# ఆగం కావద్దు...ఆలోచించండి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, నవంబర్ 6 : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటువేస్తే ఆగం అవ్వడం ఖాయమని, 60 ఏండ్లు పాలించి గ్రామాలకు ఏమి చేయలేదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బూరాన్‌పల్లి, కామరెడ్డిగూడ, పాతూరు, పులుసుమామిడి, పీరంపల్లి, కొటాలగూడ గ్రామాల్లో ఎమ్మెల్యే ఆనంద్ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆనంద్‌కు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. పూలుచల్లుతూ డప్పులతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత వికారాబాద్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జిల్లా ఏర్పాటు, బ్రిడ్జి నిర్మాణం, మెడికల్



ఎమ్మెల్యే ఆనంద్‌కు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కళాశాల, తదితర అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ నీరు, రైతు భీమా, ఆసరా పింఛన్లు వంటి తదితర పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పరిచే నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్లబొల్లి మాటలు నమ్మవద్దని, ఓటుతో వారికి తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండి సమస్యలు తెలుసు కునే నాయకుడిని గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కమాల్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీపీ చంద్రకళాకమాల్‌రెడ్డి, సర్పంచ్‌లు మమతాసాయి కృష్ణ, లలితమ్మ, రాములునాయక్, బుచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశం, మైనార్టీ మండల సెల్ అధ్యక్షుడు గయాజ్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు మహిపాల్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కవిత, నాయకులు గఫర్, అనిల్, కమాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి, లక్ష్మణ్, సత్యయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే మహిళా సాధికారత సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని

పెద్దేముల్, నవంబర్ 6 : బీఆర్‌ఎస్‌తోనే మహిళా సాధికారత సాధ్యమని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. సోమవారం మండల పరిధిలోని హన్మాపూర్ గ్రామంలో మహిళలతో సమావేశమై ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను,చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మహిళా కన్వీనర్ శకుంతల, సీనియర్ నాయకుడు పసుల వెంకటేశం పాల్గొన్నారు.

### పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరిక

తెలంగాణలో సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. సోమవారం మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీ యాలాటి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్ర మంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి,ఇబ్రహీం,మాజీ సర్పంచులు ప్రకాశం, నారాయణ, మక్సూద్, వెంకట్, మోహిద్, వెంకటయ్య, ఖలీల్ పాల్గొన్నారు.

## రోహిత్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి



ఎక్మాయి గ్రామ మహిళలు బీఆర్‌ఎస్‌లో చేరిన దృశ్యం

బషీరాబాద్, నవంబర్ 6 : కారు గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే తండ్రి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి అన్నారు. సోమవారం దామర్‌చేడ్, ఎక్మా యి గ్రామాలకు చెందిన గ్రామస్తులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి, సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. తాండూరు అభివృద్ధి చేందాలంటే రోహిత్‌రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దామర్‌చేడ్ సర్పంచ్ నర్సిరెడ్డి, ఎక్మాయి శ్రీనివాస్‌రెడ్డి, రాజూగౌడ్, కాశప్ప, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రజాబంధు కో-ఆర్డినేటర్ గంగాధర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలు ఏం చేసినయ్..?

### తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్న రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 6: ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఒరగబెట్టిందేమీ లేదు...నమ్మి ఓటేసిన ప్రజలను ముంచుడు తప్ప అని తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గం లోని యాలాల మండలంలో రోహిత్‌రెడ్డి ప్రచారం చేయగా, భార్య ఆర్తిరెడ్డి తాండూరు పట్టణంలో, తల్లి ప్రమోదినీదేవి పెద్దేముల్ మండలంలో, తండ్రి విఠల్‌రెడ్డి బషీరాబాద్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. యాలాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మి 'చెయ్యి' గుర్తుకు ఓటేస్తే ప్రజలు గోసపడుతారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను వారికి ఇస్తే కుక్కలు చింపిన విస్తరి లెక్క చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పథకాలన్నీ ఖతమేనని తెలిపారు. కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉంటుదా..?ఎక్కడనుంచో తాండూరుకు వచ్చి డబ్బులు ఇస్తే జనం ఓటేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే అన్నివర్గాలకు మేలు జరిగిందని తెలిపారు. అందుకు బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి మరింత అభివృద్ధిని సాధించుకుందామని పిలుపునిచ్చారు. రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇట్లనే కొనసాగాలంటే కారుకే ఓటేసి రోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రమోదినీదేవి మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్‌ఎస్ పాలన లో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. తాండూరు పక్కనే ఉన్న కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు.



ఇంటింటి ప్రచారంలో రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి

## అభివృద్ధి కోసం ఆనంద్‌కు ఓటెయ్యాలి



మర్పల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

మర్పల్లి, నవంబర్ 6 : మర్పల్లి, బంట్వారం మండలాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. మర్పల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బీఆర్‌ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గఫార్ ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఆనంద్‌ను మరోసారి గెలిపించుకుని మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి , మిత్ర, రాజు తదితరులు పాల్గొన్నారు

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మర్పల్లి, నవంబర్ 6: ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు గామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ధారూర్ సీఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం బంట్వారం మండల కేంద్రంతో పాటు రొంపల్లి, తొర్మామిడి గ్రామాలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

### తనిఖీల్లో నగదు లభ్యం

నవాబుపేట, నవంబర్ 6: మండల పరిధిలోని పూలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద సోమవారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో రూ. 2,49,000 లభ్యమైనట్లు ఎస్ఐ భరత్‌భూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసిననట్లు తెలిపారు ఇప్పటివరకు మండలంలో మొత్తం నాలుగు లక్షల రూపాయలు సీజ్ చేసి కలెక్టర్ కార్యాలయంలో డిపాజిట్ చేసినట్లు ఎస్ఐ భరత్‌భూషణ్ వివరించారు.

## బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం



పెద్దేముల్, నవంబర్ 6 : మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అంజయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యా లయాన్ని సోమవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప గడపకూ ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోమారు రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని సూచిం చారు. కార్యక్రమంలో తట్టేపల్లి బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఖదీర్, మహబూబ్, సంజప్ప, కె.అంజప్ప, ఏసు, జలీల్, గోపాల్ చవాన్, తదితరులు పాల్గొన్నారు.